https://epaper.sakshi.com

అన్ని వర్గాలకు బాబు వెన్నుపోటు

- చంద్రబాబు మోసాలపై ఇంటింటా ప్రచారం చేయాలి
- వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంలో వనమా బాల వజ్రబాబు

కార్యక్రమంలో మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వనమా బాల వజ్రబాబు

నల్ల బెలూన్‌లు ఎగురవేస్తున్న వజ్రబాబు, ఈదా సాంబిరెడ్డి, నాయకులు

తాడికొండ: ఎన్నికల ముందు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయకుండా బాబు అన్ని వర్గాలకు వెన్నుపోటు పొడిచారని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ ఇన్‌చార్జి వనమా బాల వజ్రబాబు అన్నారు. తాడికొండ షిర్డీసాయి, పర్తిసాయి మందిర కల్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ పరిశీలకులు ఈదా సాంబిరెడ్డితో కలిసి తొలుత నల్ల బెలూన్‌లు ఎగురవేసి బాబు రెండేళ్ల పాలనకు నిరసన తెలియజేశారు. అనంతరం బాబు పాలనా వైఫల్యాలకు సంబంధించి ఏర్పాటు చేసిన పోస్టర్లను నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ పట్ల నిబద్ధత, బాధ్యత ఉంటేనే 2029 ఎన్నికల్లో విజయం సాధిస్తామని వివరించారు. గ్రామాల్లో పరిస్థితులు, సమస్యలు అన్నీ తెలుసుకుని తన దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామాల్లో సమస్యలు, ప్రజలు కోల్పోయిన సంక్షేమ పథకాలు, ఇబ్బందులు గమనించి వారికి మంచి జరిగేలా మనం పనిచేయాలన్నారు. సూపర్ సిక్స్ పేరుతో చంద్రబాబు ప్రకటించిన ఒక్క పథకం అయినా అందుతుందా అని ప్రశ్నించారు. బాబు మోసాలన్నిటిపై ప్రజలకు మనం తెలియజేయాల్సిన అవసరం ఉందని.. దీనిని బాధ్యతగా తీసుకుని కష్టపడి పనిచేస్తే రానున్న ఎన్నికల్లో మనం విజయం సాధిస్తామన్నారు.

జగనన్న పాలనలో సంక్షేమం..

పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి హయాంలో అర్హులకు పథకాలు, సంక్షేమం అందించి సుపరిపాలన అందజేశామని గుర్తుచేశారు. అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, రైతు భరోసా, డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీ, డ్వాక్రా రుణాల మాఫీ, ఉచిత విద్య వంటి పలు పథకాలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలతో పాటు కాపు నేస్తం, వెనుకబడిన ఓసీ వర్గాలకు కూడా కులం, మతం, వర్గం, పార్టీ భేదం లేకుండా సంక్షేమ పథకాలు అందజేసిన చరిత్ర వైఎస్ జగనన్నదే అన్నారు. నేడు టీడీపీ ఎమ్మెల్యేలు, నాయకులు గ్రామాల్లో తిరిగే దమ్ములేక సమావేశాలకే పరిమితం అవుతున్నారని విమర్శించారు. బాబు రెండేళ్ల పాలనలో జరిగిన వెన్నుపోటుపై ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామపార్టీ అధ్యక్షులు ఆయా గ్రామాల్లోని వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు అందరినీ కలుపుకొని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. పార్టీ కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు.

మోసాలకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు..

నియోజకవర్గ పరిశీలకులు ఈదా సాంబిరెడ్డి మాట్లాడుతూ.. మోసాలకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు అని, ఎన్నికల్లో గెలిచేందుకు సంక్షేమ పథకాల పేరుతో మహిళలు, రైతులు, నిరుద్యోగులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు అన్ని వర్గాలను మోసం చేశారని ఆరోపించారు. ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ఇచ్చిన సంక్షేమం, అభివృద్ధిని చూసిన ప్రజలు నేడు బాబు దుర్మార్గపు పాలనపై మండిపడుతున్నారని వివరించారు. కార్యక్రమంలో 4 మండలాల పార్టీ అధ్యక్షులు మార్పుల శివ రామిరెడ్డి, తాళ్లూరు వంశీ, వంగా పోలారెడ్డి, మైనేని నాగమల్లేశ్వరరావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు నల్లబోయిన శ్రీనివాసరావు, కొయ్యగూర్ వినోద్, 4 మండలాల వివిధ విభాగాల నాయకులు దాసరి రాజు, చిట్టా అంజిరెడ్డి, ముప్పాళ్ల మనోహర్, తమ్మనంపల్లి శాంతయ్య, ముత్యాల బాలస్వామి, చుండు వెంకటరెడ్డి, మల్లంపాటి రాఘవరెడ్డి, గడ్డం జయరామ్, అబ్బాస్, కోలేటి అనీల్, షేక్ అజీస్, లోకేష్, బాకి వెంకటస్వామి, చావల రంజిత్, దామనబోయిన వెంకటేశ్వరరావు, ఆరేపల్లి జోజి, ఉయ్యూరు వెంకటరెడ్డి, చేవూరి రామ్మోహన్ రెడ్డి, చిట్టా అంజిరెడ్డి, బి.సాల్మన్, సయ్యద్ సైదు, కొమ్మారెడ్డి చిన్నప్పరెడ్డి, కె.ప్రవీణ్ రెడ్డి, హేమలతా రెడ్డి, కె.కృష్ణ, పి.రఘు, కొప్పుల శేషగిరిరావు, బెజ్జం రాంబాబు, షేక్ జిలానీ, షేక్ బుడే, షేక్ రసూల్, దండా సూర్యనారాయణ రెడ్డి, కోటిరెడ్డి, మక్బుల్, గోపిదేశి శ్రీనివాసరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాబు వైఫల్యాలపై పోస్టర్ల ప్రదర్శన

'సుపరిపాలన' కార్యక్రమ ఏర్పాట్ల పరిశీలన

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్, పోలీసు అధికారులు

తాడికొండ: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా తుళ్లూరు మండలం రాయపూడి గ్రామ రెవెన్యూ పరిధిలోని రిపబ్లిక్ డే పరేడ్ గ్రౌండ్‌లో ఈనెల 12న 'సుపరిపాలన' పేరుతో భారీ ప్రజా కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యక్రమానికి సుమారు 1,000 మంది ప్రజలు హాజరుకానున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు.

ఈ నేపథ్యంలో కార్యక్రమ ప్రాంగణం, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ సదుపాయాలు తదితర అంశాలను సమీక్షించేందుకు గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ స్థానిక పోలీస్ అధికారులతో సోమవారం విస్తృత స్థాయిలో పరిశీలన నిర్వహించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచనలు చేశారు. పరిశీలనలో తుళ్లూరు ఎస్డీపీఓ మురళీకృష్ణ, గుంటూరు ఎస్బీ డీఎస్పీ అలహారి శ్రీనివాస్, ఎస్బీ సీఐ-1 మల్లికార్జున రావు, ఎస్బీ సీఐ-2 మల్లికార్జునరావు, తుళ్లూరు పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ శ్రీనివాసరావు, తుళ్లూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ కోటేశ్వరరావు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

కరపత్రాల ఆవిష్కరణ

మంగళగిరి టౌన్: ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో జులై 7న నిర్వహించనున్న మాదిగల పుణ్యక్షేత్ర శంకుస్థాపన మహోత్సవ కరపత్రాలను సోమవారం మంగళగిరి పట్టణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంగళగిరి కొత్తబస్టాండ్ వద్ద గల బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ అధ్యక్షులు చిలువూరి నాగరాజు మాదిగ మాట్లాడారు. మాదిగల చరిత్ర, సంస్కృతికి ప్రతీకగా పుణ్యక్షేత్ర నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ పుణ్యక్షేత్రం భవిష్యత్తు తరాలకు స్ఫూర్తినిచ్చే కేంద్రంగా, సమాజ ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందని వివరించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పులిదాసు, బాబూరావు, కోటి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం అందజేత

ఫిరంగిపురం: మండలంలోని నుదురుపాడు గ్రామానికి చెందిన ఆర్.సీతారామాంజనేయులు అనారోగ్యంతో బాధపడుతున్నారు. పేదరికం కావడంతో తనను ఆదుకోవాలని సంఘ పెద్దలను ఆశ్రయించారు. దీంతో కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం జిల్లా కమిటీ అధ్యక్షుడు శివన్నారాయణ దాతల సహకారంతో సేకరించిన నగదును సోమవారం బాధితుడికి అందజేశారు. ఆయన వెంట సంఘ నాయకులు ఎ.అంకమ్మరావు, బి.శివరాం, ఎన్.రమేష్‌బాబు, ఆర్.సురేష్ బాబు, వై.పూర్ణచంద్రరావు, వి.నాగమల్లేశ్వరరావు, ఇ.వాసంతి, కె.రాములు, రమేష్, బాజీ బాబు, మాల్యాద్రి ఉన్నారు.

ఒరిగిన విద్యుత్ స్తంభం

తాడేపల్లి రూరల్: గురువారం కురిసిన అకాల భారీ వర్షం, ఈదురు గాలులకు తాడేపల్లి రూరల్ కుంచనపల్లిలోని పంటపొలాల్లో విద్యుత్ స్తంభాలు, తీగలు నేలకొరిగాయి. రోజులు గడుస్తున్నా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాన్ని సరిచేసి పంటపొలాలకు విద్యుత్ సరఫరా ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

దుగ్గిరాల: దుగ్గిరాల పాత లాకుల వద్ద గుర్తు తెలియని మహిళ మృతదేహం ఉన్నట్లు స్థానికులు గుర్తించి సోమవారం పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహం పూర్తిగా పాడై ఉందని.. మహిళ మృతదేహంగా గుర్తించామని.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ వెంకట రవి తెలిపారు.

ప్రతిభావంతులకు అభినందనలు

తెనాలి: పట్టణానికి చెందిన అంబేడ్కర్ సేవాట్రస్ట్ ముగ్గురు ప్రతిభావంతులను సత్కరించింది. వారి సేవలను యువతరం స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించింది. స్థానిక ఆర్టీసీ బస్‌స్టేషన్ దగ్గర్లోని అంబేడ్కర్ సేవాట్రస్ట్ సమావేశం ఆదివారం రాత్రి హోటల్ సామ్రాట్‌లో ట్రస్ట్ కార్యదర్శి దూబా సందీప్ అధ్యక్షతన జరిగింది. గుంటూరు న్యాయవాది, బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన మధిర నాగేశ్వరరావు, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ తీసుకున్న బుదరగుంట సతీష్‌బాబు, విజ్ఞాన్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ తీసుకున్న కంచర్ల విజయవర్ధన్‌ను సత్కరించారు. బలహీనవర్గాలకు చెందిన వ్యక్తుల్లోని నైపుణ్యతను గుర్తించి ఈ సత్కారం చేసినట్టు నిర్వాహకులు తెలియజేశారు. ముఖ్యఅతిథిగా కొల్లూరు ఎస్ఐ కోటేశ్వరరావు, ట్రస్ట్ ముఖ్య సలహాదారులు ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి సమన్వయకర్తగా వ్యవహరించారు. బేతాళ భూషణం, మన్నవ ప్రభాకర్, కలెవరపు దేవయ్య, అక్కిదాను కిరణ్‌కుమార్, కనపర్తి బెన్‌హర్, కనపర్తి ఎజ్రా, దాసు, ఇమ్మానియేలు, దేవరపల్లి భూషణం పాల్గొన్నారు.

కార్మికుల బకాయిలు వెంటనే చెల్లించాలి

తాడేపల్లిరూరల్: ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల బకాయిలను యాజమాన్యం వెంటనే చెల్లించాలని యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ అన్నారు. సోమవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురంలో సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు నిర్వహిస్తున్న దీక్షలను ఆయన ప్రారంభించారు. స్టీవెన్ మాట్లాడుతూ.. కార్మికులు 552 రోజులుగా దీక్షలు నిర్వహిస్తున్నారని వివరించారు. సుదీర్ఘ కాలం యాజమాన్యం నిర్లక్ష్యానికి కార్మికులు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కార్మికులకు రావాల్సిన బకాయిలను యాజమాన్యం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని పేర్కొన్నారు. దీక్షల్లో శారమ్మ, ఇమాంబి, నాగమల్లేశ్వరి, నాగేశ్వరరావు, సూర్యప్రకాష్ కూర్చొన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బక్కిరెడ్డి, అమరయ్య, సుభాని, అంకయ్య, ఏనుగుల సాంబశివరావు, నాయకులు ఇస్మాయిల్, ఖాసిం, ఇశ్రాయిల్, ఆరోగ్యరావు పాల్గొన్నారు.

దీక్షా శిబిరం వద్ద మాట్లాడుతున్న నాయకులు

కాపర్ కాయిల్స్ అపహరణ

తాడేపల్లి రూరల్: స్థానిక కేఎల్ యూనివర్సిటీలో కాపర్ కాయిల్స్ అపహరణకు గురైన ఘటన సోమవారం ఆలస్యంగా వెలుగు చూసింది. సేకరించిన వివరాల ప్రకారం.. వర్సిటీలోని సెంట్రల్ స్టోర్స్‌లో ఆఫీస్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కె.శ్రీనివాసరావు, అటెండర్ ఏడుకొండలు యథావిధిగా ఈనెల 5న విధులకు హాజరయ్యారు. ఆ రోజు ఇతర ఉద్యోగులు సెలవులో ఉన్నారు. రోజులానే సెంట్రల్ స్టోర్స్‌లోని అన్ని గదులకు తాళాలు వేసి సాయంత్రం బయటకు వచ్చేశారు. తిరిగి 6న ఉదయం సెంట్రల్ స్టోర్స్‌కు వచ్చి చూడగా రెండు తలుపుల తాళాలు పగిలిపోయి ఉండడాన్ని గమనించారు. విషయాన్ని జనరల్ మేనేజర్ రాజేష్ కృష్ణ, కేఎల్‌యూ క్యాంపస్ సెక్యూరిటీ ఆఫీసర్ పోతురాజులకు తెలియజేశారు. ఆ గదులను తనిఖీ చేయగా మెయింటెనెన్స్, ఏసీ మెటీరియల్ రూమ్‌లో 250 కేజీల ఏసీ కాపర్ కాయిల్స్ కనిపించకుండా పోయినట్లు గుర్తించారు. వాటి విలువ సుమారు రూ.2.60 లక్షలు ఉంటుందని వర్సిటీ సిబ్బంది తెలిపారు. ఘటనపై ఆదివారం తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి తాడేపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మోటారు కాపర్‌వైరు..

మెల్లంపూడి గ్రామంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో మోటరు కాపర్‌వైరు అపహరణకు గురైన ఘటనపై తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు నమోదయ్యింది. సేకరించిన వివరాల మేరకు.. మెల్లెంపూడి గ్రామంలోని సమృద్ధి గ్రీన్ అవెన్యూ అపార్ట్‌మెంట్‌లోకి ఈనెల 6వ తేదీ తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తి విల్లాలోకి ప్రవేశించాడు. కట్టా రాఘవయ్య అనే వ్యక్తికి చెందిన టెలివిజన్, మోటారు కాపర్ వైర్లను దొంగిలించాడని.. వాటి విలువ సుమారు రూ.45 వేల వరకు ఉంటుందని బాధితుడు రాఘవయ్య ఫిర్యాదులో పేర్కొన్నాడు. తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యల పరిష్కారానికి సత్వర కృషి

తాడికొండ: తుళ్లూరు మండలం రాయపూడిలోని ఏపీ సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డేకు 75 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం రాయపూడిలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో గ్రీవెన్స్ డే సందర్భంగా రాజధాని రైతులు, గ్రామస్తులు తమ సమస్యల పరిష్కారం నిమిత్తం అర్జీలను కమిషనర్ వి.విజయ రామరాజు, అడిషనల్ కమిషనర్లు ఎ.భార్గవతేజ, కొల్లాబత్తుల కార్తీక్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఫిర్యాదులను పరిశీలించి త్వరితగతిన పరిష్కారం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఇంజినీర్-ఇన్- చీఫ్ ఆర్.గోపాల కృష్ణారెడ్డి, సీఆర్డీఏ డిప్యూటీ కలెక్టర్, గ్రీవెన్ రిడ్రెస్సల్ మేనేజ్‌మెంట్(జీఆర్ఎం) నోడల్ అధికారి పి.జయశ్రీ, సోషల్ డెవలప్‌మెంట్ గ్రూప్ డైరెక్టర్ వి.రాములు, సర్వే విభాగ డిప్యూటీ డైరెక్టర్ జి.పాండురంగ రామకృష్ణన్, అడిషనల్ డైరెక్టర్(లీగల్) ఎం.వెంకటేశ్వరరావు, ప్లానింగ్ విభాగ డైరెక్టర్ బి.సురేష్ కుమార్, డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగ డైరెక్టర్ వి.సునీత, ఐటీ విభాగ డైరెక్టర్ బి.మల్లిఖార్జునరెడ్డి, ఏడీసీఎల్ చీఫ్ ఇంజినీర్(ట్రంక్ ఇన్‌ఫ్రా) నరసింహమూర్తి, ఏపీ సీఆర్డీఏ చీఫ్ ఇంజినీర్ జి.వెంకటేశ్వరరావు, కమ్యూనికేషన్ విభాగ జాయింట్ డైరెక్టర్ జి.రామరాజు, ఎస్టేట్స్ విభాగ జాయింట్ డైరెక్టర్ జుబిన్ రాయ్, ఐటీ విభాగ అడిషనల్ డైరెక్టర్ కుశ్వంత్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఏజీ చిన్నికృష్ణ, ఎం.శేషిరెడ్డి, కేఎస్ భాగ్యరేఖ, పి.పద్మావతి, బి.సాయి శ్రీనివాసనాయక్, జి.వెంకటేష్, కె.సుధారాణి, జి.భద్రు, జి.వెంకట రమణకాంత్ రెడ్డి, కె.లలిత, బి.రత్నకుమార్, కె.రాజగోపాలరావు, ఆర్.చంద్రముని, ఎల్.మధుసూదన్, టి.రాధిక, టి.బాపిరెడ్డి, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్ విజయ రామరాజు

దోమల నివారణకు మందు పిచికారీ

దుగ్గిరాల: ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని ప్రభుత్వ హాస్టళ్లలో దోమలు విజృంభించకుండా నివారణ చర్యలు చేపట్టామని దుగ్గిరాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్య ఆరోగ్య అధికారి ఇజాజ్ అబ్దుల్ రెహమాన్ తెలిపారు. సోమవారం దుగ్గిరాల గ్రామంలోని బాలుర హాస్టల్ గదులలో దోమలు రాకుండా దోమల నివారణ మందు పిచికారీ చేయించారు. రెహమాన్ మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్య రక్షణ దృష్ట్యా ఎస్సీ డిగ్రీ కళాశాల బాలుర, సాంఘిక సంక్షేమ హాస్టల్, ఎస్సీ బాలికల సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో దోమల నివారణ మందు పిచికారీ చేయించినట్లు వివరించారు. కార్యక్రమంలో జి.శ్రీనివాసరావు, వి.పున్నారెడ్డి, డి.శివరామకృష్ణ, ఏఎన్ఎంలు లీలాకుమారి, తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరిలో 'చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు' నేడు

మంగళగిరి టౌన్: చంద్రబాబు ప్రభుత్వం వెన్నుపోటుకు రెండేళ్ల కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు సోమవారం వైఎస్సార్ సీపీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు. మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి నేతృత్వంలో మంగళగిరి పట్టణ పరిధిలోని చిల్లపల్లి కల్యాణ మండపంలో మంగళవారం ఉదయం 9.30 గంటలకు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొమ్మినేని దుర్గాప్రసాద్, ఆప్కో మాజీ చైర్మన్ చిల్లపల్లి మోహనరావులు హాజరుకానున్నారని వివరించారు. నియోజకవర్గ పరిధిలోని రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ స్థాయి నాయకులు, వివిధ విభాగాల నాయకులు, మహిళలు, వైఎస్సార్ సీపీ శ్రేణులు, కార్యకర్తలు సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని ఆ ప్రకటనలో కోరారు.

మన గ్రోమోర్ కేంద్రం తనిఖీ

ఫిరంగిపురం: మండలకేంద్రంలోని మన గ్రోమోర్ ఎరువుల అమ్మకపు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకుడు మోహన్‌రావు సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖరీఫ్ నుంచి రైతులకు ఏపీ ఎయిమ్స్ యాప్ ద్వారానే ఎరువులు అందజేయాలని చెప్పారు. రైతులు తమ పొలం పత్రాలకు జతచేసిన ఫోన్, ఆధార్ నంబర్లను తీసుకువెళ్లి దాని ఆధారంగా ఎరువులు తీసుకోవాలన్నారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఎరువులు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఆయన వెంట ఏవో వాసంతి, షేక్.సుభానీ, హకీమ్, సాంబశివరావు పాల్గొన్నారు.

ల్యాండ్ పూలింగ్‌కు భూమి అందజేత

తాడికొండ: రాజధాని అమరావతి నిర్మాణానికి అనుమోలు తిరుపతిరాయుడు కుటుంబం ల్యాండ్ పూలింగ్ పథకం కింద తమ భూములను స్వచ్ఛందంగా అందజేశారని ఏపీ సీఆర్డీఏ అధికారులు తెలిపారు. ఉండవల్లి గ్రామ పరిధిలో తమ అధీనంలో ఉన్న 3 ఎకరాల భూమిని రాజధాని నిర్మాణం కోసం కుటుంబ సభ్యులు సోమవారం సీఆర్డీఏ అధికారులకు అందజేసేందుకు సమ్మతి తెలుపుతూ సంబంధిత పత్రాలను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఏజీ చిన్నికృష్ణకు అందజేశారు. అనుమోలు తిరుపతిరాయుడు 55 సెంట్లు, అనుమోలు బేబీ జానకి 1.49 ఎకరాలు, అనుమోలు లక్ష్మీ కస్తూరి 1 ఎకరం భూమిని ల్యాండ్ పూలింగ్‌కు అందజేశారు. ఈ భూములు ఉండవల్లి గ్రామ పరిధిలోని కొండవీటి వాగు, ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి ప్రాంతంలో ఉన్నాయి. రాజధాని గ్రామాల ప్రజలు పూలింగ్ ప్రక్రియకు సహకరించాలని సీఆర్డీఏ అధికారులు కోరారు.

పూలింగ్‌కు భూమి అందజేస్తున్న మహిళ

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ఫ్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032

బ్రాంచ్ : డి.నెం.7/308, కృష్ణా ప్లాజా, గ్రౌండ్ ఫ్లోర్, వాసవి స్కూల్ ఎదురు, పేరం బజార్, మార్కాపురం, ప్రకాశం జిల్లా, (ఎ.పి) website: www.shriramfinance.in

లాంఛనముగా స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో **'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్'** గా పిలువబడేది. ఎన్‌సీఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది.09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా** తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ఫ్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు **మార్కాపురం నందు బ్రాంచి ఆఫీస్** కలిగి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ/ఋణదాతగా సూచిస్తారు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యస్‌యఫ్‌యల్)** యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీతలు ఈ క్రింద తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను** చెల్లించవలసినదిగా **క్రింద ఉదహరించబడిన తేదీన డిమాండు నోటీసు జారీ చేయడమైనది.**

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.05-06-2026 న లాంఛనముగా స్వాధీనం చేసుకోవడమైనదని** ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీతల యొక్క పేరు మరియు చిరునామా :

1) వెగినేటి చిన్న బ్రహ్మయ్య, తండ్రి: చిన్న వెంకట సుబ్బయ్య, డోర్ నెంబరు: 4-72ఎఫ్, ఆమని గుడిపాడు (గ్రామం), యర్రగొండపాలెం మండలం, ప్రకాశం జిల్లా, పిన్:523330.

2) వెగినేటి వెంకట రమణమ్మ, భర్త: చిన్న బ్రహ్మయ్య, డోర్ నెంబరు: 4-72ఎఫ్, ఆమని గుడిపాడు (గ్రామం), యర్రగొండపాలెం మండలం, ప్రకాశం జిల్లా, పిన్:523330.

3) మన్నెం అశోక్, తండ్రి: రాములు, డోర్ నెంబర్: 2-399-1, అయ్యప్ప నగర్, యర్రగొండపాలెం మండలం, ప్రకాశం జిల్లా, పిన్:523330.

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: **రూ. 27,78,532/-** (అక్షరాల ఇరవై ఏడు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఐదు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే)

లోన్ అకౌంట్ నెంబరు: MRKPRTF2108260008

డిమాండ్ నోటీసు తేది : 04.11.2025

స్థిరాస్తుల వివరములు

గుంటూరు జిల్లా, గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, తాడికొండ సబ్ జిల్లా, తాడికొండ మండలం, లాం గ్రామం, డి.నెంబర్ 56/బి లోని ఎకరాలు 1.16 సెంట్లు మరియు డి.నెంబర్ 56/సి లోని ఎకరాలు 4.04 సెంట్లు, మొత్తం కలిపి ఎకరాలు 5.20 సెంట్ల భూమి లో ఇండ్ల స్థలాల ప్లాట్లుగా మార్చబడిన ఎకరం 1.00 సెంట్ల విస్తీర్ణం లో గల